## మోతీమాత ఆశీస్సులతో అభివృద్ధి, సంక్షేమం

జహీరాబాద్, జనవరి 25 : మోతీమాత ఆశీస్సులతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తామని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం మొగుడంపల్లి మండలంలోని ఉప్పర్ పల్లి తండాలో జరిగిన మోతీమాత జాతరలో పాల్గొని మాట్లాడారు. అమ్మవారి ఆశీస్సులతో తండాలను అభివృద్ధి చేస్తామన్నారు. జహీరాబాద్ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం చేపడుతామన్నారు. కాంగ్రెస్ హయాంలో తండాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. మోతీమాత ఆల యం వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉపకేంద్రం ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు. వెంటనే ఉప కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మంత్రి వెంట జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి డాక్టర్ చంద్రశేఖర్, మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్, నాయకులు ఉజ్వాల్‌రెడ్డి, ఎంజీ. రాములు, మహ్మద్ మక్సు ద్, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.



మొగుడంపల్లి మండలంలోని ఉప్పర్‌పల్లితండాలో జరిగిన మోతీమాత ఉత్సవాల్లో పాల్గొని మాట్లాడుతున్న వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

## తెల్లాపూర్‌లో యూనివర్సిటీ ఫెయిర్



యూనివర్సిటీల ప్రతినిధులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్స్ గురించి తెలుసుకుంటున్న విద్యార్థులు

రామచంద్రాపురం, జనవరి 25 : తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని మంథన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో యూనివర్సిటీ ఫెయిర్ నిర్వహించారు. ఈ ఫెయిర్‌లో ఆర్ట్స్, హ్యూమానిటీ, కామర్స్, ఇంజినీరింగ్, మెడిసిన్, ప్యూర్ సైన్సెస్ తదితర విభిన్న కార్యక్రమాలు నిర్వహించే ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీలు, కళాశాలలు ఈ ఫెయిర్‌కు హాజరయ్యాయి. ఫ్లేమ్ యూనివర్సిటీ (పుణె), ఓపీ జిందాల్ (ఢిల్లీ), గీతం (హైదరాబాద్), మహీంద్రా (హైదరాబాద్), ఇండియన్ స్కూల్ ఆఫ్ హాస్పిటాలిటీ (ఢిల్లీ), వెల్లూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఏపీ), నర్సీమోంజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ (హైదరాబాద్), విద్యాశిల్ప్ (బెంగళూరు), థాపర్ స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ (పంజాబ్), కలినరీ గురు ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ (హైదరాబాద్), బెన్నెట్ (నోయిడా) యూనివర్సిటీలు ఈ ఫెయిర్‌లో పాల్గొన్నాయి. కార్యక్రమంలో మథన్ స్కూల్స్ కేరీర్ కౌన్సిలర్ ఫెయిరీనా సిద్ధిఖీ, వైస్ ప్రిన్సిపాల్ రుచికా ఉపాధ్యాయ్ పాల్గొన్నారు.

## 29న అందోల్‌లో బీఆర్‌ఎస్ సమావేశం

సంగారెడ్డి జనవరి 25 (నమస్తే తెలంగాణ) : బీఆర్‌ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధత, పార్టీ పటిష్టత కోసం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా ఈ నెల 29న సంగారెడ్డి జిల్లాలోని అందోలు నియోజకవర్గ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. అందోలు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అధ్యక్షతన విస్తృతస్థాయి సమావేశం జరగనున్నది. సమావేశానికి మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్, రాష్ట్ర ప్రతినిధులు హాజరుకానున్నారు.

నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి అందోలు నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ తెలిపారు. 29న జోగిపేటలో సమావేశం ఉంటుందని తెలిపారు.

## ముగిసిన జాతీయ సెమినార్

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 25 : 'పరిశోధనా పద్ధతులు-సవాళ్లు, పరిష్కారాలు' అనే అంశంపై తారా కళాశాల రాజనీతిశాస్త్రం, కంప్యూటర్ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరిగిన జాతీయ సెమినార్ గురువారం ముగిసింది. రెండోరోజు సెమినార్‌లో భాగంగా గుజరాత్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జగన్నాథ్, ఉస్మానియా యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర ప్రొఫెసర్ శ్రీలత మాట్లాడుతూ విద్యార్థులు చేపట్టే పరిశోధనలకు పాటించాల్సిన నియమాలను వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ మాట్లాడుతూ రెండు రోజులుగా జరిగిన జాతీ య సెమినార్‌లో రాష్ట్రంలోని వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు వారి పరిశోధన పత్రాలు సమర్పించారని వివరించారు.

అనంతరం కార్యక్రమ నిర్వహణకు సహకారం అందించిన ఎడ్ల రమేశ్‌ను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్, వైస్ ప్రిన్సిపాళ్లు ప్రవీణ, డాక్టర్ వెంకటేశం, జాతీయ సెమినార్ కన్వీనర్స్ డాక్టర్ జోత్స్న, డాక్టర్ నాగప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సిద్దులు, డాక్టర్ పద్మజ, రాష్ట్రంలోని వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.









బొల్లారం : ఓటు హక్కుపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రోజాబాల్‌రెడ్డి




సంగారెడ్డి : ప్రభుత్వ అతిథిగృహంలో ఓటరు దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన ఎస్పీ రూపేశ్




ఝరాసంగం : జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ సంజీవరావు

# ప్రజాస్వామ్యానికి ఓటు పునాది

- ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలి
- 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి
- జిల్లాలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం
- ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, అధికారులు

ప్రజాస్వామ్యానికి ఓటు పునాది.. ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలి. 14వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లాలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు వేయాలి. 18 ఏండ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచించారు.

**- నమస్తే నెట్‌వర్క్, జనవరి 25**




వట్‌పల్లి : వట్‌పల్లిలో ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, అధికారులు



పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి నర్సింగరావు

## సదాశివపేటలో పంటల పరిశీలన

సదాశివపేట, జనవరి 25 : పట్టణ శివారులో ఆకుకూరలు, జొన్న, వరి పంటలను జిల్లా వ్యవసాయాధికారి నర్సింగరావు గురువారం పరిశీలించారు. జొన్న పంటలో సస్య రక్షణలో భాగంగా కత్తెర పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజెయేట్ 100 గ్రాములు, వేపనూనె 1500 పీపీఎం లీటరులో పిచికారీ చేసుకోవాలన్నారు.

వరి పంటలో ఎరువుల యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అనిత, వ్యవసాయ విస్తరణాధికారి ఉమారాణి, రైతులు శ్రీధర్‌రెడ్డి, శివరామకృష్ణ పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

సంగారెడ్డి కలెక్టరేట్, జనవరి 25 : సంగారెడ్డి జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో గణతంత్ర వేడుకలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

జాతీయ పతాక ఆవిష్కరణకు షామియానాలు ఏర్పాటు చేశారు. పోలీసు సిబ్బంది పరేడ్ మైదానంలో భారతదేశ చిత్రపటం వేసి ప్రత్యేక ఆకర్షణగా ఉండే లా చేశారు. పోలీసు అధికారులు, సిబ్బంది డాగ్‌స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేశాయి.



పరేడ్ మైదానంలో డాగ్ స్క్వాడ్ బృందాల తనిఖీలు

## ధ్యాన మందిర నిర్మాణానికి రూ.50వేల విరాళం

బొల్లారం, జనవరి 25 : ఆలయాల అభివృద్ధికి సహకారం అందిస్తామని బీఆర్‌ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు, మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీలోని బీసీ కాలనీలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ధ్యాన మందిర నిర్మాణానికి గురువా రం కౌన్సిలర్ చంద్రారెడ్డి రూ.50వేల విరా ళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం నాయకులు భరత్‌చారి, విట్టల్ చారి, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలకు పాదయాత్ర

బొల్లారం, జనవరి 25: బొల్లారం మున్సిపాలిటీ నుంచి కాలినడకన తిరుమల తిరుపతి దేవస్థానానికి పలువురు భక్తులు గురువారం బయలుదేరి వెళ్లారు. మున్సిపాలిటీకి చెందిన 11 మంది భక్తులు స్థానిక పాత హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తిరుమలకు పయనమయ్యారు. లోక కల్యాణార్థం మూడేండ్లుగా తిరుమలకు కాలినడకన వెళ్లి కలియుగ ఆరాధ్య దైవం వేంకటేశ్వర స్వామిని దర్శించుకుంటున్నట్లు భక్తుడు కాటారం చంద్రశేఖర్ తెలిపారు.

# రుద్రారం అభివృద్ధికి కృషిచేస్తా

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, జనవరి 25: రుద్రారం గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం గ్రామంలో రూ. కోటి 76లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన పంచాయతీ, మహిళా సమాఖ్య, అంబేద్కర్ యువజన, బుడగజంగాల సంఘం భవనాలను సర్పంచ్ సుధీర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతోపాటు పరిశ్రమల సహకారంతో పంచాయతీల భవనాలతోపా టు అనేక అభివృద్ధి పనులు ప్రారంభించుకుంటున్నామని తెలిపారు. నూతన భవనాల కోసం రూ. కోటి16లక్షలు కేటాయించిన ఎంఎస్ఎన్ పరిశ్రమకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సుష్మాశ్రీవేణుగోపాల్ రెడ్డి, జడ్పీటీసీ సుప్రజావెంకట్‌రెడ్డి, సర్పంచ్ సుధీర్‌రెడ్డి, ఎంపీటీసీలు మన్నెరాజు, ఎంపీడీవో బన్సీలాల్, డీఈ సురేశ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పాండు పాల్గొన్నారు.



రుద్రారంలో భవనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## సీసీ కెమెరాల ఏర్పాటుతో శాంతిభద్రతల పరిరక్షణ

చౌటకూర్, జనవరి 25: గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో శాంతిభద్రతల పరిరక్షణ మరింత సులభతరం అవుతుందని సంగారెడ్డి డీఎస్పీ రమేశ్‌కుమార్ అన్నారు. మండలంలోని గంగోజిపేటలో ఫస్ట్ మీస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గురువారం ఆయన జోగిపేట సీఐ నగరాజుతో కలిసి ప్రారంభించారు.

ఫస్ట్ మీస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మొండెద్దుల నటరాజ్‌రెడ్డి సీసీ కెమెరాల ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులకు మొక్కలను అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై పాటిల్ క్రాంతికుమార్, ఫస్ట్ మీస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మొండెద్దుల నటరాజ్‌రెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ కుమ్మరి అశోక్, సర్పంచ్ బుర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మంజుల, ఉపసర్పంచ్ పుష్పలతానగేశ్ పాల్గొన్నారు.



గంగోజిపేటలో సీసీ కెమెరాలను ప్రారంభించిన సంగారెడ్డి డీఎస్పీ రమేశ్‌కుమార్


## కార్మికులకు చెక్కులు పంపిణీ

బొల్లారం, జనవరి 25 : ఐడీఏ బొల్లారం పారిశ్రామికవాడలోని హర్టెక్స్ రబ్బరు పరిశ్ర మ యాజమాన్యం కార్మికులకు కనీస వేతనాలను ఇవ్వడం లేదని జాయింట్ లేబర్ కమిషనర్‌కు రాష్ట్ర కార్మిక నాయకులు రాములు నాయక్, వరప్రసాద్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. గురువారం జాయింట్ లేబర్ కమిషనర్ చతుర్వేది పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి వేతనాలు మంజూరు చేయించారు. ఈ మేరకు పరిశ్రమకు చెందిన 40మంది కార్మికులకు రూ. 9లక్షల విలువైన చెక్కులను అందజేయరు. కార్యక్రమంలో హెచ్ఎంఎస్ కార్మిక నాయకులు రియాజ్, లఖన్‌సింగ్, అఖిలపక్ష నాయకులు కార్మికులు పాల్గొన్నారు.



యూనియన్ నాయకులతో కలిసి చెక్కులు పంపిణీ చేస్తున్న జాయింట్ లేబర్ కమిషనర్

## అనారోగ్యంతో బీఆర్‌ఎస్ నాయకుడు మృతి



గుమ్మడిదల, జనవరి 25: మండలంలో ని బొంతపల్లి గ్రామానికి చెం దిన బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ మాజీ అధ్యక్షుడు ఆలేటి సుధాకర్‌రెడ్డి బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు.

ఎంపీపీ సద్దిప్రవీణావిజయభాస్కర్‌రెడ్డి, జడ్పీటీసీ కుమార్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహ్మద్ హుస్సే న్, మాజీ అధ్యక్షుడు గౌరీశంకర్‌గౌడ్, పొన్నబోయిన వేణు, సర్పంచ్ ఆలేటి నవీనాశ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, ఎంపీటీసీ నాగేందర్‌గౌడ్, వీరభద్రస్వామి ఆలయకమిటీ మాజీ చైర్మన్ గటాటి భద్రప్పతోపాటు పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు సంతాపం తెలియజేశారు. గురువారం ఆయన అంత్యక్రియలు నిర్వహించారు.

## శివనగర్ గ్రామానికి రెండెకరాల భూమి కేటాయించండి

జిన్నారం, జనవరి 25 : శివనగర్ గ్రామ అవసరాల కోసం గతంలో రైతులు టీఎస్ఐఐసీకి ఇచ్చిన 130 ఎకరాల భూమి నుంచి రెండెకరాలు కేటాయించాలని సంగారెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతికి సర్పంచ్ రేఖాకృష్ణ, ఎంపీటీసీ సంతోషామహేశ్‌తో కలిసి జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్ శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కేటాయించే భూమిని పంచాయతీ పేరున రిజిస్ట్రేషన్ చేయించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో మండల కోఆప్షన్ సభ్యుడు ఇంతియాజ్ తదితరులు ఉన్నారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, సర్పంచ్, ఎంపీటీసీ

## రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

బొల్లారం, జనవరి 25 : రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఐడీఏ పారిశ్రామికవాడకు చెందిన రాణె డైకాస్టింగ్ పరిశ్రమ ఆధ్వర్యంలో పరిశ్రమ ప్రతినిధులు, సిబ్బంది పోలీసులతో కలిసి రోడ్డు భద్రత నియమాల గురించి వాహనదారులకు అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో పరిశ్రమ జీఎం హెచ్‌ఆర్డీ మహేశ్వరరావు, భద్రత అధికారి చైతన్య కుమార్, పరిశ్రమ ప్రతినిధి మణికందన్, ఎస్సై దశరథ్, కానిస్టేబుల్ చంద్రశేఖర్, వాహనదారులు పాల్గొన్నారు.

## అన్నదాన సత్రానికి తాళం

ఝరాసంగం, జనవరి 25 : మండల కేంద్రంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో అధికారుల నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. రోజూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం 25కేజీల అన్నప్రసాదాన్ని భక్తులకు అందిస్తారు. గురువారం పౌర్ణమి కావడంతో తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక నుంచి భక్తులు తరలివచ్చారు. సత్రానికి తాళం వేసి ప్రసాద వితరణ చేయకుండా వెళ్లిపోయారు. అధికారుల నిర్లక్ష్యం, సమన్వయ లోపంతో భక్తులు విస్తు చెందారు. ఆలయ అధికారులపై చర్యలు తీసుకోవాలని భక్తులు విజ్ఞప్తి చేశారు.

## మహరాజ్‌కు ఘన స్వాగతం

నారాయణఖేడ్, జనవరి 25 : అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సంలో పాల్గొని గురువారం నారాయణఖేడ్ చేరుకున్న కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహరాజ్‌తోపాటు భీమ్‌దాస్ మహరాజ్‌కు స్థానికులు ఘన స్వాగతం పలికారు. వెంకటాపూర్ శివారులోని వేంకటేశ్వర ఆలయం నుంచి కొండాపూర్ ఆంజనేయస్వామి ఆలయం వరకు ప్రత్యేక వాహనంలో ఊరేగింపు నిర్వహించారు. వారు పట్టణంలోని రామాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

సంగారెడ్డి, జనవరి 25 : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ఎస్సై రాములు యాదవ్ సూచించారు. గురువారం పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో ఎల్అండ్‌టీ సిబ్బందితో కలిసి 35వ రోడ్డు భద్రతా వారోత్సవాలను ప్రారంభించారు. వాహనదారులకు గులాబీపూలు అందజేసి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది, ఎల్అండ్‌టీ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ప్రోత్సాహం

జహీరాబాద్, జనవరి 25: గ్రామీణ క్రీడారులను ప్రోత్సహిస్తామని డాక్టర్ ఉజ్వల్‌రెడ్డి అన్నారు. ఫౌండేషన్ ద్వారా మండల స్థాయి లో క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించి, గెలుపొందిన వారికి నియోజకవర్గ కేంద్రంలో టోర్నమెంట్ నిర్వహిస్తామన్నారు. నేడు ఉదయం పట్టణంలో తిరంగా జెండావిష్కరణ, లైఫ్ స్టైల్ కాంప్లెక్స్ నుంచి బాగారెడ్డి స్టేడియం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఉదయం 9:30 గంటలకు తిరంగ ర్యాలీ ప్రారంభిస్తామన్నారు. న్యాల్‌కల్‌లో 26న, 28న జహీరాబాద్ పట్టణం, ఝరాసంగంలో క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహిస్తామన్నారు. 29న కోహీర్, మొగుడంపల్లిలో మండలస్థాయి టోర్నమెంట్ ఏర్పాటు చేశామన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి విన్నర్‌కు రూ.2లక్షలు, రన్నర్‌కు రూ.లక్ష బహుమతి ఇస్తామన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ మాజీ ఎంపీపీ నారాయణరెడ్డి, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్, తిరుపతిరెడ్డి, రాజశేఖర్, నాగిరెడ్డి, వర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## సురక్షితంగా ఇంటికి చేరాలి

కోహీర్, జనవరి 25: రోడ్డు భద్రతా నిబంధనలను పాటించి, సురక్షింతగా ఇండ్లకు చేరుకోవాలని ఎల్అండ్‌టీ ప్రతినిధులు సూచించారు. గురువారం మండలంలోని దిగ్వా ల్ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. దిగ్వాల్‌లో 165వ జాతీయ రహదారి దాటే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమం లో ఎల్అండ్‌టీ ప్రతినిధులు, ఆర్ఐ సత్యనారాయణ, హెచ్ఎం జాకీర్ హుస్సేన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## శివదీక్షలు ప్రారంభం

హత్నూర, జనవరి 25 : హత్నూరలో గురువారం భక్తులు శివదీక్షలు స్వీకరించారు. ఆంజనేయులు గురుస్వామి ఆధ్వర్యంలో దౌల్తాబాద్, కొన్యాల, నవాబుపేట, వడ్డెపల్లి, మాధుర, కాసాల గ్రామాల భక్తులు శివదీక్షలు చేపట్టారు. 41రోజులపాటు దీక్ష చేపట్టి మహాశివరాత్రి రోజున దీక్షలు విరమిస్తారని ఆంజనేయులు తెలిపారు.

## వైభవంగా చండీహోమం

గుమ్మడిదల, జనవరి 25 : మండలంలోని వీరన్నగూడెంలోని వీరభద్రస్వామి ఆలయంలో ఈవో శశిధర్‌గుప్తా, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు రవీంద్రమూర్తి, సోమయ్య పర్యవేక్షణలో గురువారం వేదపండితులు లక్ష్మీనర్సింహమూర్తి బృందంతో చండీహోమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

## అభివృద్ధికి సహకారం

జిన్నారం, జనవరి 25 : మంగంపేటలోని ఓమన కుంటను బాగు చేసేందుకు ఏషియన్ పెయింట్స్ ముందుకొచ్చింది. నేషన్ ఆగ్రో ఫౌండేషన్ సంస్థ ద్వారా కుంటను పూడిక తీసి కట్టను బాగు చేసేందుకు శుక్రవారం సర్పంచ్ ప్రశాంతీనరేందర్, ఉపసర్పంచ్ నక్క నాగరాజు, గ్రామస్తులు సంస్థ ప్రతినిధులతో కలిసి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాప్పి స్ట్రా పౌడర్ స్వాధీనం

సదాశివపేట, జనవరి 25: నిషేధిత డ్రగ్స్ హెరాయిన్‌లో ఉపయోగించే ముడి పదార్థం పాప్పి స్ట్రా పౌడర్ (200 గ్రాములు)ను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం సాయంత్రం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ మెదక్ డివిజన్ రఘురాం ఆదేశాలతో అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మండలంలోని నందికంది శివారులో గల రామ్‌దేవ్ రాజస్థాన్ దాబాలో అధికారులు సోదాలు నిర్వహించారు. హెరాయిన్‌లో కలిపే 200 గ్రాముల పాప్పి స్ట్రా పౌడర్ స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ. లక్ష వరకు ఉంటుందని అధికారులు తెలిపారు. రాజస్థాన్‌కు చెందిన మూలరామ్, జగ్జీవన్ దాబాకు వచ్చే వ్యక్తులకు అమ్ముతున్నట్లు తెలిపారు. రాజస్థాన్ నుంచి అక్రమంగా తీసుకు వచ్చి ఇక్కడ విక్రయిస్తున్నారన్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. తనిఖీల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు హెచ్ఏ మోహన్‌కుమార్, రమేశ్‌రెడ్డి, రజిత, ఎస్సైలు విశ్వనాథ్, అనిల్ పాల్గొన్నారు.

## వరి నారు మడులు పరిశీలన

చౌటకూర్, జనవరి 25 : మండలంలోని వివిధ గ్రామాల్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు గురువారం వరి నారుమడులను పరిశీలించారు. శివంపేట, తాడ్దానిపల్లి, గంగోజిపేట, చౌటకూర్, పుల్కల్ మండలంలోని గొంగ్లూరు తదితర గ్రామాల్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు సందర్శించారు. వరి పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు చంద్రమోహన్, కిరణ్, ఏరువాక కేంద్రం సమన్వయకర్తలు రాహుల్ విశ్వకర్మ, సరితలు స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి ఆయా గ్రామాల్లో వరి నారు మడులను పరిశీలించారు. వారి వెంట వ్యవసాయ శాఖ అధికారి చైతన్య, ఏఈవో మనీష, రైతులు పట్లోళ్ల సదానందారెడ్డి, గొంగ్లూరు జనార్దన్ ముదిరాజ్ ఉన్నారు.